

పోలీసు విధులపై అవగాహన


పిస్టల్ వినియోగంపై వివరిస్తున్న ఎస్ఐ శ్రీనునాయక్

ప్రజాశక్తి-ఆలమూరు

పోలీసుల అమరవీరుల దినోత్సవాలను పురస్కరించుకొని కొత్తూరు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాంలో భాగంగా పోలీస్ విధులు, స్కిల్స్, కమ్యూనికేషన్స్ పై ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ శనివారం అవగాహన కల్పించారు. ముందుగా జూనియర్ కాలేజీలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సభ ఏర్పాటు చేసి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలను ఆయన అభినందించారు.

తపాలా శాఖ ద్వారా కొబ్బరి ఎగుమతులు

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- కొబ్బరి ఉత్పత్తుల తయారీదారులతో సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా


సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ప్రజాశక్తి-అమలాపురం

కొబ్బరి ఉత్పత్తులు మరియు మత్స్య సంపద ఉత్పత్తులు 35 కేజీల వరకు ఇతర దేశాలకు తపాలా శాఖ ద్వారా ఎగుమతి చేసేందుకు స్థానిక కోనసీమ తపాలా శాఖ కార్యాలయాన్ని ఎంపిక చేశామనిజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా పరిశ్రమల శాఖ, వాణిజ్య ఎగుమతుల ప్రమోషన్ సంయుక్తంగా కొబ్బరి ఉత్పత్తుల తయా రీదారులు మరియు రైతు ఉత్ప త్తిదా రుల ప్రతి నిధులతో జిల్లా స్థాయిలో సంప్రదింపుల సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్ మార్కెట్లో వినియో గదారులు ఆసక్తి చూపుతున్న కొబ్బరి వస్తువుల డిమాండ్‌కు అనుగుణం గా కొబ్బరి ఆధారిత ఉత్పత్తుల తయారీపై ఉత్పత్తిదారులు దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో కొబ్బరి ఉత్పత్తుల తయారీ అమ్మకాల ప్రక్రియల్లో ఇబ్బందులను ప్రతినిధుల సమక్షంలో గుర్తించి, జిల్లాస్థాయి ఎగుమతుల హబ్ కార్యా చరణ రూపొందించి కేంద్రంతో టైయప్ చేసి అంతర్జాతీయంగా మార్కెటింగ్ సౌలభ్యం కల్పించాలని, కొబ్బరి మరియు మత్స్యసంపద ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు కల్పించే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. కొబ్బరి ఉత్పత్తిదారులతో ఎగుమతుల కొరకు ఫెడరేషన్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్పత్తులకు లాభదాయకమైన మార్కెటింగ్ సౌలభ్యం కల్పిస్తారన్నారు. కోకోనట్ బోర్డు వారు కొబ్బరి ఉత్పత్తులపై వాటి ద్వారా లభించే పోషక విలువలపై సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించాలన్నారు. 35 కేజీలు దాటిన ఉత్ప త్తులను కార్గో లాజిస్టిక్స్ కంటైనర్ల ద్వారా విదేశాలకు రవాణా చేసే అవకాశం ఉందన్నారు. కొబ్బరి ఉత్పత్తిదారుల, రైతు ఉత్పత్తిదారుల నుండి తీసుకున్న అభిప్రాయాలను క్రోడీకరించి జిల్లా స్థాయి ఎగుమతులు హబ్ కొరకు కార్యకరణ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని పరిశ్రమల శాఖ ఎగుమతులు విభాగం సంయుక్త సంచాలకులు జిఎస్.రావు తెలిపారు. ఎగుమతుల ప్రతినిధి రఘునాథ్ బాబు మాట్లాడుతూ ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్పత్తుల ఎగుమ తులకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగా హన పెంపొందించారు. కార్గో రవాణా లాజిస్టిక్స్ కు సంబంధించిన ప్రతినిధి శంకర్ కూడా రవాణా సౌలభ్యంపై విశదీకరించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాదు, సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు జిల్లాలో క్వాయర్, కోకో పిట్ తయారీదారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సిఎస్ సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి హైదరాబాద్ నుంచి శనివారం 26 జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీ సర్వే, జాతీయ రహదా రులకు భూసేకరణ, మల్టీ పర్పస్ ఫెసిలిటేటెడ్ గోదాముల నిర్మాణా నికి స్థల సేకరణ, వ్యవసాయం పశుసంవర్ధనం డైరీ డెవల ప్మెంట్ జగనన్న పాల వెల్లువ, చిరుధా న్యాలు సాగు ప్రోత్సాహం, గృహ నిర్మాణాలు నివేశన స్థలాలు పట్టాలు జారీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో కొబ్బరి సముద్ర ఉత్పత్తులు ముడి సరు కుగా ఉండే పరిశ్రమల నెలకొ ల్పేం దుకు విస్తతమైన చర్యలు చేపట్టా లని సూచించారు. రాయ వరం మండలం మాచవరంలో క్లస్టర్ డెవలప్మెంట్ కింద కమ్యూనిటీ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పప్పుధా న్యాల ప్రాసెసింగ్ పై నెలకొల్పడం జరిగిందని త్వరలో ప్రారంభం కానున్నదన్నారు. రబీ సాగుకు సన్నద్ధం అయ్యేందుకు విత్తనాలు రాయితీపై అందించే దుకు చర్యలు చేపట్టాలన్నారు. అపరాల సాగుకు అవకాశం ఉన్న సాగు క్షేత్రాలను గుర్తించి రాయి తీలతో ప్రోత్సహించాలన్నారు. రబీ సాగుకు సాగునీటి ఇబ్బంది సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరితగతిన పూర్తి చేసి ఆయా వసతులను గ్రామస్థాయిలో పరి పాలనా సౌలభ్యం కొరకు అందు బాటులో తేవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు ఆర్‌డిఓ జి.కేశవర్ధన రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ బి.శివ శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల నిరసన


మండపేటలో ఛైర్‌పర్సన్ రాణికి వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-మండపేట

మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత సిఐటియు జిల్లా కార్యదర్శి కె. కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే నేటికి అది అమలు చేయలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గ రాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోమారపు నరేంద్ర కుమార్, బంగారు కొండ, విజయ్, రాజు, అప్పారావు, చిరంజీవి, రమేష్, కార్మికులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

రామచంద్రపురం రాష్ట్రంలో పురపాలక సంఘాల పరిధిలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ సిఎం జగన్ ఇచ్చిన హామీ ప్రకారం పర్మినెంట్ చేయాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం రామచంద్రాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పురపాలక సంఘం కార్యాలయం వద్ద విధులకు హాజరైన కార్మికులంతా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నూకల బలరాం, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బాబురావు, మండల నాయకులు నాగభూషణం మాట్లాడుతు ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే నేడు ఆ హామీ అమలు చేయలేదన్నారు. ఇప్పటికే 11వ పిఆర్‌సిలో కార్మికులకు జీతం పెంచాల్సినంత పెంచుకుండా, రూ.5వేలు కోత విధించారన్నారు. వచ్చే ఎన్నికల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వారిని కార్మిక వర్గం అంతా బలపరుస్తుందన్నారు. భవిష్యత్తులో చేపట్టే అన్ని కార్యక్రమాల్లో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేస్తామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కి సంతకాలతో కూడిన మెయిల్ పంపిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తాతారావు, సత్యనారాయణ, భీమశంకర్ మున్సిపల్ కార్మికుల పాల్గొన్నారు.


రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన

సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన


అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ధర్మాన, ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజాశక్తి-కొత్తపేట

సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన పాలన సాగిస్తున్నారని, దానికి నిదర్శనం గంటి గ్రామంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలేనని నిదర్శనమని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. కొత్తపేట మండలం గంటి గ్రామంలో ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి చొరవతో గ్రామంలో రూ. 1 కోటి 32 లక్షలతో రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను నిర్మించారు మెయిన్ విలేజీలో 90 కిలో లీటర్ల సామర్థ్యంతో ఒక మంచినీటి ట్యాంక్ ,పెదపేటలో 40 కిలోలీటర్ల మంచినీటి వాటర్ ట్యాంక్, 6కిలో మీటర్ల మేర గ్రామం అంతా మంచినీటి పైప్ లైన్లు, మంచినీటి షంపు నిర్మించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు తాగునీటి ట్యాంకులను ప్రారంభించారు. అనంతరం గంటి పల్లిపాలెం సిసి రోడ్డును, గంటి చినపేట దగ్గర నిర్మించిన ఆర్‌బికెను ఎంఎల్ఎ జగ్గిరెడ్డి ప్రారంభించారు.

అపరిశుభ్రత రోగాలకు మూలం: మంత్రి వేణు


సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పరిసరాల అపరిశుభ్రత పలు రోగాలకు మూలమని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన శనివార నెలపర్తిపాడులో ఏర్పాటు చేసిన స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడ గ్రామపంచాయతీ లో గల చెత్త అంతా తొలగించి దానిని జెసిబి తో తవ్వించిన గొయ్యిలో మంత్రి దగ్గరుండి వేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి వేణు మాట్లాడుతూ ప్రతి గ్రామం పారిశుధ్యం మెరుగుపరుచుకుని స్వచ్ఛంగా ఉండాలన్నారు. స్వచ్ఛత మన బాధ్యత కింద చేపట్టే కార్యక్రమాలను రాష్ట్రమంతా కొనసాగించేందుకు సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, గ్రామ సర్పంచ్ రాయుడు సుబ్బలక్ష్మి, వీర్రాజు, వైసిపి నాయకులు వాసంశెట్టి శ్యామ్, అనిశెట్టి రామకృష్ణ, శీలం వెంకటరమణ, ఎంపిడిఒ కీర్తి స్పందన తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సత్యానందరావు

'బాబు ష్యూరిటీ'ని త్వరితగతిన పూర్తిచేయాలి

ప్రజాశక్తి-కొత్తపేట

రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు కొత్తపేట కాపు కల్యాణ మండపంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జోన్ 2 పరిశీలకులు మందలపు రవికుమార్, అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంఛార్జీ గంటి హరీష్ మాధుర్ ప్రసంగించారు.

అల్లవరం మండలంలో 'బాబుతో నేను'

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలంలో అమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు ఆదేశానుసారం శనివారం బాబుతోనేను అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కర్రి రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండిగుప్తాపు సత్తిబాబు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నార్గన శ్రీనివాస్, కడలి వెంకటేశ్వరావు, పోతుల నాగరాజు, మొల్లేటి దేవరాయులు, మండా రాంబాబు, రాసూరి రాంబాబ కరపత్రాలు పంపిణీ చేశారు.

మడ అడవులు తీరప్రాంతానికి రక్షణ కవచం

జనవిజ్ఞాన వేదిక నాయకులు



సదస్సులో పాల్గొన్న జెవివి నాయకులు తదితరులు

ప్రజాశక్తి-కాట్రేనికోన

మడ అడవులు తీరప్రాంతానికి రక్షణ కవచంలా పనిచేస్తాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు, విశ్రాంత ఆచార్యులు ఇఆర్.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయుడు మీనాకుమార్ అధ్యక్షతన శనివారం జనవిజ్ఞాన వేదిక అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మడ అడవుల సంరక్షణ, మడ అడవుల వల్ల ఉపయోగాలు వాటి వల్ల జీవరాశులకు జరుగుతున్న ప్రయోజనం గురించి విద్యార్థులకు వివరించారు. మడ అడవులు అనేక జలచరాలు, వలస పక్షుల జాతులకు పురిటిగడ్డగా ఉపయోగపడుతాయని, జీవ వైవిధ్యంను కాపాడి, పర్యావరణాన్ని రక్షిస్తున్నాయంటూ, ఇటువంటి మడ అడవుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవివి. సత్యనారాయణ మాట్లాడుతూ చెకుముకి సంబరాలు నవంబర్ 10 నుంచి వచ్చే సంవత్సరం జనవరి 28 వరకు నిర్వహిస్తామన్నారు. ఈ సంబరాలు విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీసి అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. 8,9,10 తరగతుల విద్యార్థులు ఏ పాఠశాలల్లో ఏ మీడియంలో చదివేవారు అయినా అర్హులన్నారు. 4 స్థాయిలలో జరిగే ఈ సంబరాలకు పాఠశాల హెచ్ఎంలకు విద్యార్థి ఒక్కరికీ రూ.10 ప్రవేశ రుసుము చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం లో పల్లం విశ్రాంత ఉపాధ్యాయుడు కె.చిన్న బ్బాయి పాఠశాల చరిత్ర, సైన్సు ప్రాముఖ్యత గురించి వివరించారు. సైన్సు పాటను పాడి ఒక ప్రయోగాన్ని చేసి చూపారు. ముమ్మిడివరం కమిటీ నాయకులు కె.సత్యనారా యణ, వి.వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట ముసాయిదా జాబితా విడుదల


చెక్కు అందుకుంటున్న రైతులు

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని సోమేశ్వర గ్రామ రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు ముసాయిదా జాబితా గ్రామ సర్పంచ్ అరిఫ్ అధ్యక్షతన శనివారం విడుదల చేశారు. మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హరిబాబు పంట నమోదు చేసిన జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎఒ మాట్లాడుతూ జాబితాలో తప్పులు, అభ్యంతరాలను ఈనెల 30వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపల రైతు భరోసా కేంద్రంలో ఫిర్యాదు చేసుకోవాలన్నారు. 30వ తారీకు తర్వాత ఎటువంటి మార్పులకు అవకాశం ఉండదని రైతులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ నల్లమిల్లి వీర రాఘవ రెడ్డి, మండల ఎఎబి మెంబర్ గరగకామరాజు, గ్రామ ఎఎబి చైర్మన్ సాకా శ్రీను పాల్గొన్నారు. **అల్లవరం** అల్లవరం ఆర్‌బికె వద్ద ఇ పంట నమోదులో సామాజిక తనిఖీపై గ్రామసర్పంచ్ బొమ్మి బాలవేణి అధ్యక్షతన గ్రామసభ శనివారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్‌బికె వద్ద సామజిక తనిఖీ నిమిత్తం జాబితాలను నోటీసు బోర్డు నందు పెట్టారన్నారు. కార్యక్రమంలో ఆర్‌బికె ఛైర్మన్ సుదర్శన్ రావు , విఎఎ లు శుభ గణేష్, ఈశ్వర్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాపునాయకులు

దాడి ఘటనపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పక్కా ప్రణాళికతో మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిపై సమగ్ర విచారణ జరపాలని వైసిపి కాపు నేతలు డిమాండ్ చేశారు. ఉప్పలగుప్తంలో శనివారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ నివాసం వద్ద వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశంలో కాపు నాయకులు మాట్లాడారు. టిడిపి కాపులను ఆనగదొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. మంత్రి అంబటి రాంబాబు పై ఖమ్మంలో టిడిపి నేతలు దాడికి ప్రయత్నించారన్నారు. పదే పదే కాపులపై దాడులకు దిగితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో సర్పంచ్‌లు యర్రంశెట్టి రామచంద్రరావు, జొన్నాడ శ్రీదుర్గ, ఉప సర్పంచ్ మోకా శ్రీను, ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, సచివాలయాల మండల కన్వీనర్ కోటుం లోవరాజు, వైసిపి రైతు, యువజన విభాగాల మండల అధ్యక్షులు చిక్కం బాలయ్య, ఓగూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న ఐ.పోలవరం జెడ్‌పి హైస్కూల్ హెచ్ఎం తదితరులు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పటవల హైస్కూల్లో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ఐ.పోలవరం జెడ్‌పి హైస్కూల్ కు చెందిన 8మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో అండర్-14, అండర్-17 విభాగాల్లో ఎంపికయ్యారని హైస్కూల్ హెచ్ ఎం.వీధి సురేష్ బాబు శనివారం తెలిపారు. క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు పీడీలు పోతుల సురేష్ బాబు, వరసాల రవి కుమార్‌లను హెచ్ఎం అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దంతు లూరి రాఘవరాజు, సొసైటి ఛైర్‌పర్సన్ విత్తనాల శ్రీనివాసరావు, పాఠశాల ఛైర్మన్ రేవు ధనలక్ష్మి సౌరెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటి మెంబర్ రాయపు రెడ్డి బాబి,సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో రాత్రి వేళల్లో పోలీసుల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ఆయన గ్రామాల్లో సిబ్బందితో పర్యటించారు. ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న కొందరిని ఆపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చేవారు తగిన కారణాలు చెప్పాలని అన్నారు. అలాగే వాహనాలకు సంబంధించిన రికార్డులను పోలీసులు అడిగిన తక్షణం వారికి చూపించి సహకరించాలన్నారు. కొత్తూరు సెంటర్, జొన్నాడ సెంటర్, మడికి నుండి జొన్నాడ వరకు జాతీయ రహదారిపై నిఘాఉంచామన్నారు.

ఎంపిపి దొమ్మేటికి పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అంబాజీపేట ఆస్పత్రిలో డెంగ్యూ జ్వరంతో బాధపడుచూ చికిత్స పొందు తున్నారు. పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు శనివారం ఎంపీపీని పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షులు వాసంశెట్టి చినబాబు ఉన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో పేదలకు మేలు


మాచవరం- 2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంఎల్ఎ, సర్పంచ్ లు

ప్రజాశక్తి-యంత్రాంగం


జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు కలుగుతుందని పలువురు అన్నారు. పలుచోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరాలు శనివారం నిర్వహించారు.

అంబాజీపేట ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా స్పెషలిస్టుల వైద్య సేవలందించడం స్ఫూర్తిదాయకమని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరం సచివాలయం-2 లో శనివారం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబాజీపేట మండల పరిధిలో 19 సచివాలయాలలో సురక్ష శిబిరాలను పంచాయతీ సర్పంచ్ లు, కార్యదర్శులు, పంచాయతీ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, విజయవంతంగా నిర్వహించారని ఎంపిడిఒ కె. సత్యనారాయణమూర్తి అన్నారు. ఈ శిబిరాలను విజయవంతం చేసిన వైద్యులు, సహకరించిన ఉద్యోగులకు, అధికారులకు, పంచాయితీ పాలకవర్గం మరియు నాయకులకు ఇఒపిఆర్‌డిబి.మమత ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వి.గౌతమి, కె.ఎస్.శ్రీనివాస్, వైస్ ఎంపిపి ఎన్.నాగరాజు, సొసైటీ ఛైర్‌పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, పికె.రావు, వాసంశెట్టి చినబాబు, ఎఎంసి ఛైర్ పర్సన్ నాగవరపు నాగరాజు, ఎన్.వి.సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి జిజికె.కుమార్, పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ జాన్ లింకన్, డిప్యూటీ తహశీల్దార్ జానకి రాఘవ అన్నారు. మండలంలోని మడికి ఎంపిపి పాఠశాల ఆవరణలో జగనన్న సురక్ష వైద్య శిబిరం ఉప సర్పంచ్ పడమటి సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎఎంసి ఛైర్మన్ యనమదల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యురాలు సువర్చలాదేవి తదితరులు వైద్యసేవలు అందించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార స్టాల్ ను ఆయా అంగన్వాడి కార్యకర్తలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్వైజర్ శివప్రసాద్, కార్యదర్శి కె.మోక్షంజలి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యులు పుట్టపూడి సూర్య నారాయణ మూర్తి లు అన్నారు నేలటూరు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ కుక్కల వీరన్న అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్య శిబిరంలో పలువురు వైద్య నిపుణులు రోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం కిట్లు అందజేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు రుద్రాక్షుల వీర గౌరి కుమారి,వైస్ ప్రెసిడెంట్ ఎస్.దొరబాబు, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** గంటి గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తహశీల్దార్ జి డి.కిషోర్ బాబు, ఇఒపిఆర్‌డి డి.సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపిపి మార్గన గంగాధర్ రావు, అముడ ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, జెడ్‌పిటిసి సభ్యులు గూడపాటి రమా దేవి, సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మడికి జగనన్న వైద్య శిబిరంలో ఎంపిడిఒ జాన్ లింకన్ తదితరులు


నేలటూరులో జరిగిన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లను సన్మానించిన దృశ్యం

కార్టూ'నిజం'



మన ఓటర్లు.. ఆ జాబితాలోకి రారు కద్సార్..!!

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు


సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి

బాలునిపై లైంగిక దాడి కేసులో నిందితుని అరెస్టు

ప్రజాశక్తి - మండపేట

నాలుగేళ్ల బాలుడిని ఆడించే నెపంతో దగ్గరకు తీసుకుని అసభ్యకరంగా ప్రవర్తించిన నాయుడు శ్రీనును పోలీసులు అరెస్టు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నాయుడు శ్రీను ఈ నెల 23న సెడులుపేట ఏరియాలో 4 ఏళ్ల బాలుడి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనపై బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడైన నాయుడు శ్రీనును శనివారం ఆలమూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా అతనికి కోర్టు రిమాండ్ విధించిందని కోనసీమ దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి సుంకర మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ అశోక్, దిశ ఎస్ఐ పాల్గొన్నారు.


బీమా నగదు అందజేసిన నాయకులు

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లి పంచాయతీ సూదాపాలెంలో సహజ మరణం పొందిన వ్యక్తి కుటుంబానికి శనివారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజు వై ఎస్ ఆర్ బీమా పథకాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన బంధన నాగమణి అనారోగ్యంతో మతి చెందగా ఆమె తల్లి రంగమ్మకు బీమా మొత్తం రూ.లక్ష కాగా తక్షణ సాయం కింద రూ.10 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శిరంగు సత్తిరాజు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రాయపురెడ్డి నాగు, సచివాలయ కన్వీనర్ మెండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లా క్రికెట్ జట్టుకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లి శిరంగు రంగనాయకమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆకేటి వెంకట శ్రీరవితేజ అండర్ 14 విభాగంలో నార్త్ జోన్ క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో శనివారం హెచ్ఎం ఎన్.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన అభినందన సభలో వెంకట రవితేజను ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ శిరంగు సత్తిరాజు, పిఎంసి ఛైర్మన్ సబ్బతి జ్యోతి, జిల్లా క్రికెట్ కోచ్ మట్ట సత్తిబాబు, పీడీలు కామన మధుసూదనరావు, కరాటం ప్రసాద్, ఉపాధ్యాయులు ఆర్. వెంకటేశ్వరరావు, ఆరవ నాయుడు, పద్మనాభన్ తదితరులు ఉన్నారు.


సమావేశానికి హాజరైన ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్

డిసెంబర్ 11న మాదిగ ఉపకులాల రాజకీయ ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

డిసెంబర్ 11న అమలాపురంలో మాదిగ, మాదిగ ఉపకులాల రాజకీయ ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నట్లు మాదిగల పొలిటికల్ జెఎసి ఛైర్మన్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ తెలిపారు. శనివారం అమలాపురం రూరల్, నడిపూడి బాబు జగ్జీవన్ రావు కమ్యూనిటీ హాలులో జిల్లాలోని 16 మండలాల మాదిగ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ డిసెంబర్ 11న లక్ష మందితో సభ నిర్వహిస్తామని, ఈ సభకు రాష్ట్రంలో ఉన్న అధికార పార్టీ మాదిగ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలతో పాటు ప్రతిపక్ష పార్టీల మాదిగ నాయకులను కార్యక్రమానికి పిలుస్తామన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు మహిళలతో సహా అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సత్తిబాబు, మల్లిపూడి రాజు, ఆకుమర్తి రమేష్, చాట్ల రామారావు, యు నాగబాబు, క్రాప నాగభూషణం, మడికి శ్రీరాములు, యార్లగడ్డ రవీంద్ర,ఆకుమర్తి మోహన్, వివిధ మండలాల నుండి మాదిగ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

మట్టిని తీసుకుని ఢిల్లీకి పయనం

ప్రజాశక్తి - యానాం

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ నెల 30న ఢిల్లీలో నిర్మించనున్న అమరవీరుల స్మృతి వనం తయారీకి యానాంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని బిందెలో తీసుకుని నెహ్రూ యువకేంద్రం కార్యకర్త లంక విస్మర్ అయ్యలదేవి వెళ్లారు. ఈ సందర్భంగా ఎన్‌వైకె యువజనాధికారి టి. గోపి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సేకరించిన మట్టి, బియ్యం తీసుకుని యానాంతోపాటు పుదుచ్చేరి, కారైకాల్, మాహే నుంచి ప్రతినిధులు వెళుతున్నారని తెలిపారు.

మాజీ నాయకుని అసత్య ప్రచారాన్ని నమ్మకండి

ప్రజాశక్తి - యానాం

రాజీవ్ బీచ్‌ను ఆనుకుని ఉన్న ప్రాంతాల్లోని గృహాలను కూల్చేస్తారని మాజీ నాయకుడు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. ఫ్లడ్ ప్రోన్ ఏరియాలో గృహాలను సోమవారంలోగా కూల్చేస్తామని ఆ మాజీ నాయకుడు చేస్తున్న ప్రచారంను పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని, దీనిపై స్పందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధిగా నాపై ఉందన్నారు. ఒక వేళ కూల్చి వేత ఆలోచన ప్రభుత్వం చేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు వెనుకాడే ప్రసక్తే లేదని అన్నారు. ఎవరైనా మాజీ నాయకుడు చేస్తున్న అసత్య ప్రచారంను నమ్మ వద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీచ రాజకీయాలు కోసం ప్రజల్ని బలిచేస్తా అంటే తాను సహించేది లేదని, ప్రజల్లో అపోహలు సృష్టించి తన గుమ్మం చుట్టూ తిప్పించుకోవడానికి ఆ మాజీ నాయకుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. అసత్య ప్రచారాలు మనుకోపోతే వచ్చే ఎన్నికలలో ప్రజలు దేనితో బుద్ధి చెప్పాలో బాగా తెలుసునని, ఏ ఒక్కరూ కూడా అధైర్య పడవద్దని ఎంఎల్ఎ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గణపతి నగర్‌లో భారీ అన్నదానం

ప్రజాశక్తి - యానాం

దేవీ నవరాత్రులు ముగించుకుని స్థానిక మెట్టకూరు, గణపతి నగర్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ విజయదుర్గా ఆలయం వద్ద శనివారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధి కొరకు రూ.1.25 లక్షలను దేవాలయ కమిటీకి అందచేశారు. ముందుగా కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - యానాం


ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు

జాతీయ రహదారి 216 సర్వీస్ రోడ్డులో ఇరువైపులా ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగించారు. స్థానిక యానాం రెవెన్యూ పరిధిలోని జాతీయ రహదారిని అనుకుని ఎన్‌హెచ్ స్థలంలో పలువురు ఆక్రమించి వివిధ రకాల వ్యాపారాలు సాగిస్తున్నారు. దీనిపై వచ్చిన ఫిర్యాదులపై పలువురు వ్యాపారులకు గత ఆరు నెలలుగా జాతీయ రహదారి భద్రత, పర్యవేక్షణ ప్రతినిధులు నోటీసులు జారీ చేశారు. అయినా వారి నుంచి స్పందన లేకపోవడంతో శనివారం ఉదయం పోలీసులు, రెవెన్యూ అధికారులు సహాయ సహకారాలతో జాతీయ రహదారి పర్యవేక్షణ ప్రతినిధులు ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, ఎస్ఐలు పూవ్వల వీరభద్ర స్వామి, శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు, కాళే సుబ్రహ్మణ్యం తదితర పోలీస్ సిబ్బందితోపాటు డిప్యూటీ తహశీల్దార, విఎఒలు, సర్వే అధికారులు, ఎన్‌హెచ్ అధికారి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ, పీడీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జిల్లా పరిధిలోని పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు 'మహిళలు, బాలికలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణ-సమాజ పాత్ర' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి జిల్లాస్థాయి పోటీలను ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. విజేతలకు ఎస్‌పి సతీష్ కుమార్ ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేస్తామని ఎఎస్‌పి శ్రీనివాస్ తెలిపారు.

నేడు యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు హైస్కూల్లో యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నట్టు మండల శాఖ అధ్యక్షుడు ఎం.తాతారావు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) పాల్గొనన్నుట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ తప్పక పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

బాలరామపురం సర్పంచ్ తాతాజీ మృతి

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని బలరామపురం సర్పంచ్ దాసరి సన్యాసి (తాతాజీ) (38) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సర్పంచ్ సన్యాసి మతితో బలరామపురంలో విషాదఛాయలు అలముకున్నాయి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి తాతాజీకి నివాళులు అర్పించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ 60వ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన విద్యార్థులు క్యాంపస్‌లో మొక్కలు నాటారు. ప్రిన్సిపల్ రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు వంటి ప్రత్యేక దినాల్లో పర్యావరణ హితంగా మొక్కలు నాటాలన్నారు. ఆదిత్య కన్స్ట్రక్షన్ విభాగం డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ డి.సతీష్ కుమార్, డాక్టర్ సంజయ్ కుమార్, ఎస్‌టివి.ఎస్.కుమార్, తోటకూర గంగాధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను, ఆర్థిక సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర పర్యవేక్షణలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు మున్సిపల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మెప్మా సహాయ సహకారాలతో ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా మెప్మా అధికారి కె.మోహన్ కుమార్, మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ, సిఒలు ఎం.శ్రీదేవి, వి.ఉమాపార్వతి పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.2.59 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం


తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,90,760, అన్నదాన విరాళాల ద్వారా రూ.62,774, కేశఖండన ద్వారా రూ.6,400 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ధర్మకర్తల మండల చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణచార్యులు, పురుషోత్తమాచార్యులు, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, మార్కండేయులు సేవలందించారన్నారు.


మండపేటలో మృతి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంఎల్‌సి తోట తదితరులు

బాధిత కుటుంబాలను పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సత్య శ్రీ రోడ్డులోని కోళ్ల ఫారం వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు కొనే మహేష్ మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని, విశాఖపట్నంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్థానిక 20వ వార్డు గొల్లపుంతకు చెందిన కాపవరపు శ్యామ్ రాజ్ కుటుంబాన్ని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణిలు శనివారం పరామర్శించారు. అన్ని విధాల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. వీరివెంట టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్&షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, కౌన్సిలర్ నీలం దుర్గ, వైసిపి నాయకులు శెట్టి నాగేశ్వరరావు, యాదగని చంటి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను శనివారం ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. నేలటూరులో దోర విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను, వల్లూరులో పాలచర్ల సత్యవతి కుటుంబ సభ్యులను, నల్లూరులో నరాల జగదీష్, గుత్తుల అప్పారావు, వాసంశెట్టి మంగాయమ్మ కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శించారు. ఎంఎల్ఎ వెంట కాశిన కాశీ విశ్వనాథం, గుబ్బల సూరిపండు, వాసా సత్తిబాబు తదితరులు ఉన్నారు.


కనకసుందరరెడ్డి సంతాప సభలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల తదితరులు

కనకసుందరరెడ్డి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-మండపేట

అర్తమూరు మాజీ ఉప సర్పంచ్ కనకసుందరరెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరావు అన్నారు. శనివారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కనకసుందరరెడ్డి సంతాప సభ పెద్దనూతి సెంటర్ వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎంఎల్ఎ వేగుళ్ల, వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ మాజీ మెంబర్ పడాల సుబ్బారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కర్రి సత్యనారాయణ రెడ్డి తదితరులు తొలుత కనకసుందరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిర్ల వెంకటరెడ్డి, చిర్ల బాబులురెడ్డి, నల్లమిల్లి శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

రామాయణం రచయిత వాల్మీకి మహర్షి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. **అమలాపురం** స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, సిబ్బందితో కలిసి అధికారికంగా వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. **రామచంద్రపురం** వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని సిఎం జగన్ ఆదేశించారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఆయన క్యాంపు కార్యాలయం లో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. **మామిడికుదురు** వాల్మీకి మహర్షి జయంతిని మామిడికుదురులో శనివారం ఘనంగా నిర్వహించారు.

నల్లూరులో ఉపాధి హామీ గ్రామసభ



ఉపాధి హామీ పనులపై మాట్లాడుతున్న లోవరాజు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని నల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శని వారం ఉపాధి హామీ గ్రామ సభ నిర్వహించారు .గ్రామ సర్పంచ్ కురుపూడి ఉదయశ్రీ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఉపాధి గ్రామ సభల్లో ఎన్ఆర్ఇజిఎస్ టిఎ.లోవరాజు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టవలసిన ఉపాధి పనుల ప్రణాళిక నివేదికను గ్రామ సభలో వివరించారు.గ్రామంలో పనులు చేపట్టుటకు చర్చలు జరిపారు. గ్రామ పరిధిలో చేపట్టబోయే పంటబోదెలు, కాలువల పూడికతీత, చెరువులకు సంబంధించి 56 పనులు, గుర్తించినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ పంపన శ్రీనివాస్ తెలిపారు గుర్తించిన పనుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించ నన్నట్లు లోవరాజు తెలిపారు. సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ లోవరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఉపాధి మేట్లు, కూలీలు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

కరుటూరి శ్రీనివాస్, తండ్రి : కె.వి.వి.ఎస్.వి. ప్రసాద్, నివాస డోర్ నెం.1-146, రామాలయం వీధి, నెలటూరు గ్రామం, చాగల్లు మండలం, తూ॥గో॥జిల్లా, ఆం.ప్ర, అనునేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను **ఒరిజినల్ పాస్‌పోర్టు (నెం.P7893647 గలది)** కలిగి ఉన్నాను. **ది.27.10.2023 తేదీన** సదరు పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం నెలటూరు మా ఇంటి వద్ద నుండి చాగల్లు మెయిన్ రోడ్ వద్దకు వెళ్తుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు జారిపడిపోయినది. ఎంతవెదికినను దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

మామిడికుదురు మండలం, ఆదుర్రు గ్రామానికి చెందిన దిగుమర్తి కృష్ణార్జునరావు, తండ్రి: నారాయణ రావు అను నాకు **K8909659 నెంబర్ గల పాస్‌పోర్టు కలదు.** నేను నా పాస్‌పోర్టును తీసుకొని ది.15-6-2023 తేదీన శివకోడు మా అన్నయ్య గారి ఇంటికి వెళ్తున్నప్పుడు మార్గం మధ్యలో పడిపోయింది. దొరికిన వారు ఈ క్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

దిగుమర్తి కృష్ణార్జునరావు
తండ్రి: నారాయణ రావు, డోర్ నెం.1-96
ఆదుర్రు గ్రామం, మామిడికుదురు మండలం,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 93981 87849

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కొవ్వూరు మండలం, దొమ్మేరు గ్రామం కాపురాస్తుడైన వంకా చిన సత్యం కుమారుడు వంకా నారాయణరావు తెలియజేసుకొనునది నేను ది.30-07-1987 తేదిన దొమ్మేరులో నా ఇంటికి అనుకోని ఉన్న ఖాళీస్థలమును కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 1283/1987 నంబర్‌తో రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసియున్నాను. ది.22-10-2023 వ తేదిన సదరు ఒరిజినల్ దస్తావేజు తీసుకోని కొవ్వూరులో ప్లిడరగారి ఇంటికి వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ దస్తావేజు దొరికినవారు క్రింది చిరునామాకు సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాను.

వంకా నారాయణ రావు
తండ్రి: చిన్నసత్యం, డో.నెం.6/117,
సంతపేట, దొమ్మేరు, కొవ్వూరు మండలం.
సెల్: 96527 30203

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి :: కాకినాడ

E.A.129/2022, E.A.241/2019
E.P.179/2008, O.S.175/1987

బిట్వీన్:
యెంద్రు సత్తిరాజు (డైడ్) వగైరాలు
...పిటీషనర్సు /D.H.Rs

అండ్

1) గోలి కన్నయ్య (డైడ్)
2) గోలి సత్తిరాజు (డైడ్)
3) గోలి రామారావు (డైడ్)
4) గోలి భవాని, భర్త: లేటు సత్తిరాజు, వయస్సు 65 సం॥లు, ప్లాట్ నెం. 7&8, శ్రీసత్యసాయి నిగమాగమం వద్ద, కమలాపురి ఫేస్-1, హైదరాబాదు.
5) గోలి శశాంక మోహన్, తండ్రి: లేటు సత్తిరాజు, వయస్సు 35 సం॥లు, ప్లాట్ నెం. 7&8, శ్రీసత్యసాయి నిగమాగమం వద్ద, కమలాపురి ఫేస్-1, హైదరాబాదు.
6) గోలి సత్యవతి, భర్త: లేటు రామారావు, వయస్సు 70 సం॥లు, వెస్ట్ గోనపతి దేవాలయం వీధి, వేట్లపాలెం గ్రామం.
7) గోలి శేఖర్ బాబు, తండ్రి: లేటు రామారావు, వయస్సు 45 సం॥లు, శ్రీరామచంద్రా ఎన్‌క్లేవ్, కమలాదేవి స్ట్రీట్, డో.నెం. 8-10-6, గాంధీనగర్, కాకినాడ సిటీ.
...రెస్పాండెంట్స్ /J.D.Rs

పైన తెలిపిన జెడిఆర్స్ 4 టు 7 వారలకు ఎన్ని పర్యాయములు నోటీసు సమన్లు పంపిననూ అందుకొనక Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, **ది.10-11-2023 వ తేదీ ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు పైన తెలిపిన జేడిఆర్స్ 4 టు 7 వారలు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై సంజాయిషీ చెప్పుకోని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానింతురని తెలియజేడమైనది.**

భమిడిపాటి వెంకటరామశర్మ
డి.వి.యస్.యస్.సుజన
కాకినాడ, న్యాయవాదులు, కాకినాడ.
23-10-23. సెల్: 92465 89838

పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్ల వినతి


వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపాలిటీ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారుకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖను మెయిల్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అప్పారావు, బాసిన భద్ర రావులు మాట్లాడారు. సిఎం వైఎస్.జగన్ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్లను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్, వర్రే గిరిబాబు, అర్జి భద్రరావు, అప్పారావు పాల్గొన్నారు.

In The Court Of The Hon'ble Principal Junior Civil Judge :: Kakinada

O.S.No. 1155/2022

Between:
Medapati Siva Prasad Reddy
...Plaintiff
AND
Madavarapu Chakravarthy
...Defendant

TO: Madavarapu Chakravarthy, S/o. Sri Rama Murthy, R/o. D.No. 2-14, Gundaram Area, Back Side of the Gollapalem Police Station, Gollapalem Village, Pin 533 468, Kajuluru Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.10-11-2023వ తేదీకి** వాయిదా **వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రెడ్డి అన్నవరం, అడ్వకేట్,
డో.నెం.1-17, సాయిబాబా గుడి వీధి,
గొల్లపాలెం గ్రామం, కాజులూరు మండలం.
సెల్: 95533 31888

మహారాజశ్రీ కొవ్వూరు 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S. No. 33/2023

Between:
Sri Pampana Venkateswara Rao
...Plaintiff
AND
D-1: Sri Ganta Manga Ram, S/o. late Ananda Rao, 55 years, Hindu, Business, D.No. 4-5-16/5/1, Chavidi vari Veedhi, Kovvur.
D-2: Smt. Ganta Satya Vani, W/o. Manga Ram, 50 years, Hindu, Business, D.No. 4-5-16/5/1, Chavidi vari Veedhi, Kovvur.
...1st and 2nd Defendants

పై నెంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-11-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొవ్వూరు **పి.వెంకట రవి**
29-10-2023 అడ్వకేట్, కొవ్వూరు

మహారాజశ్రీ కొవ్వూరు 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S. No. 30/2023

Between:
Sri Katta Satyanarayana
...Plaintiff
AND
D-1: Sri Ganta Manga Ram, S/o. late Ananda Rao, 55 years, Hindu, Business, D.No. 4-5-16/5/1, Chavidi vari Veedhi, Kovvur.
D-2: Smt. Ganta Satya Vani, W/o. Manga Ram, 50 years, Hindu, Business, D.No. 4-5-16/5/1, Chavidi vari Veedhi, Kovvur.
...1st and 2nd Defendants

పై నెంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-11-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొవ్వూరు **పి.వెంకట రవి**
29-10-2023 అడ్వకేట్, కొవ్వూరు

మహారాజశ్రీ కొవ్వూరు 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S. No. 27/2023

Between:
Sri Pampana Venkateswara Rao
...Plaintiff
AND
Sri Ganta Manga Ram, S/o. late Ananda Rao, 55 years, Hindu, Business, D.No. 4-5-16/5/1, Chavidi vari Veedhi, Kovvur.
...Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-11-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొవ్వూరు **పి.వెంకట రవి**
29-10-2023 అడ్వకేట్, కొవ్వూరు

మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్టు మరియు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

A.R.B.E.P.No.131/2019
in A.R.C.No.196/2017

Between:
M/s. Shriram City Union Finance Limited Rajamahendravaram-II Branch Represented by it Asst. General Manager & G.P.A. Holder K.Sree Rama Murthy, Rajamahendravaram.
...Claimant /D.H.R
AND
L.Venkata Srinivasa Rao @ L.Venkata Srinivas & Others
...Respondents /J.D.Rs
2) Laveti Bharathi, W/o. Venkata Srinivasa Rao, D.No. 73-22-3/1, Anand Terrace Apartments, Flat No. 301 @ Plot No.63, Bala Rama Krishna Nagar, Gopalanagar, Narayanapuram, Rajamahendravaram.
...2nd Respondents /J.D.R

పై నెంబరు గ్రంధములో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు రూల్ 66 సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయు చున్నారు. కావున **ది.08-11-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై గ్రంధములో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు గ్రంధము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి, **ఆర్.కె.ఎం.శర్మ**
28-10-23. అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 162/2022

Between:
1. Smt. Sureneddi Veera Latha
2. Sureneddi Yogendra Siva Vara Prasad
3. Sureneddi Harishitha Sri
(2 and 3 petitioners being minor rep. by her mother as a natural guardian of the 1st petitioner i.e. Veera Latha)
4. Smt. Sureneddi Naga Mani
5. Sureneddi Kondayya
...Petitioners
AND
Gunnam Reddi Srinu and Others
...Respondents
R-2: Smt. Barireddy Drowpathy, W/o. Veera Prakash Rao, Hindu, Female, age about 45 years, Owner of Lorry bearing No. AP 39 TG 5715, R/o. D.No. 6-17-25, Ramalayam Veedhi, Peddapuram Village, Peddapuram Mandal, E.G.Dt., PDMC.
...2nd Respondent

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 15-11-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **సిహెచ్.వెంకటరెడ్డి**
29-10-2023 అడ్వకేట్, రాజమండ్రి

IN THE COURT OF THE 6TH ADDL. DISTRICT JUDGE : KAKINADA

G.O.P. No. 26/2023

Between:
Smt. GADEPALLI RAMA ...Petitioner
and
NIL ...Respondent

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్‌లో పిటీషనరు అయిన శ్రీమతి గాడేపల్లి రమ అనువారు తన భర్త (లేటు) శ్రీ గాడేపల్లి సాయి శ్రీనివాస సుబ్రహ్మణ్యం గారి స్వార్జితపు ఆస్తి అయిన ఈ దిగువ షెడ్యూలులో వివరించిన కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామ పంచాయితీ, రమణయ్యపేట గ్రామములోని సర్వే నెం. 172/1లోని లేఔట్ ప్లాన్ దాఖలా ప్లాటు నెం. 1 తాలూకు 200 చ॥గ॥ల స్థలము, తన భర్త శ్రీ గాడేపల్లి సాయి శ్రీనివాస సుబ్రహ్మణ్యం గారి మరణానంతరము తనకూ, తన మైనర్ కుమార్తె అయిన కుమారి గాడేపల్లి సాయి ప్రపుల్లకు హిందూ వారసత్వ చట్టప్రకారము రెండు సమాన వాటాలుగా దఖలు పడినది అని, సదరు విధముగా తనకు దఖలు పడిన 1/2వ వంతు వాటాను, తన కుమార్తెకు దఖలు పడిన 1/2వ వంతు వాటా ఆస్తితో కలిపి విక్రయించుటకు మరియు అట్లు విక్రయించుటలో అవసరమైన దస్తావేజులలో తన మైనర్ కుమార్తె తరుపున తాను గార్డియన్‌గా వ్యవహరించుటకు అవసరమైన పర్మిషన్ వగైరా పరిహారములు కోరుతూ పైన తెలిపిన పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. సదరు పిటీషను పైన తెలిపిన కోర్టులో **ది. 15-11-2023వ తేదీకి** విచారణ నిమిత్తము వాయిదా వేయబడియున్నది.

కావున, సదరు విషయములో ఎవ్వరికైనా ఎట్టి ఆక్షేపణలు / అభ్యంతరములు ఉన్న యెడల, పై పిటీషను వాయిదా తేదీ అయిన **ది. 15-11-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు / అభ్యంతరములు తెలియపరచుకోవలెను. లేని యెడల ఎటువంటి ఆక్షేపణలు / అభ్యంతరములు లేవని నిర్ధారించి, మీ పరోక్షమున విచారించి పై నెంబరు పిటీషను తీర్మానించబడును.

షెడ్యూల్: కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్-రిజిస్ట్రార్‌లో చేరిన రమణయ్యపేట గ్రామ పంచాయితీ, రమణయ్యపేట గ్రామములోని సర్వే నెం. 172/1లోని య. 1-91 సెంట్లులోని పడమరవైపున గల య. 1-61 సెంట్లు భూమిని ఇతరుల భూమితో కలిపి ఇండ్ల స్థలములుగా విభజించబడి, అప్రూవలు కాబడిన ప్లాను దాఖలా 'బి' మార్కుగా గుర్తించిన ప్లాటులలో **ప్లాటు నెం. 1 తాలూకు 200 చ॥గ॥ల స్థలము** ఖాళీ నివేశ్న స్థలమునకు హద్దులు: **తూర్పు:** అ. 36 లు లేక 10.97 మీ॥లు - కాలువ గట్టు; **దక్షిణం:** అ. 50 లు - లేక 15.24 మీ॥లు - లొల్ల వెంకటేశ్వరరావు గారి ప్లాటు నెం. 2 తాలూకు స్థలములు; **పడమర:** అ. 36 లు లేక 10.97 మీ॥లు - 33 అడుగుల వెడల్పు గల రోడ్డు; **ఉత్తరం:** అ. 50 లు లేక 15.24 మీ॥లు - 33 అడుగుల వెడల్పు గల రోడ్డు.

సదరు హద్దుల మధ్యస్థమైన 200 చ॥గ॥ల ఖాళీ నివేశ్న స్థలము, అందలి నానావిధ ఫలవృక్షములు, మామూలు మార్గములు, నీటివనరులు, నిధి నిక్షేపములు అందలి సమస్త ఈజుమెంటు హక్కులతో సహా.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)
B.S.R. కృష్ణ
B. నాగరత్నం, K.M. శివ కుమార్,
కాకినాడ అడ్వకేట్స్, బాదంవారి వీధి,
ది.28-10-2023 కాకినాడ. సెల్: 94409 50388